# కొసమెరుపు కథ

"వోయె వోయె... వోయె... వోయే" అంటూ హిందీ పిక్చర్లోని పాప్యులర్ ట్యూన్ వినిపించగానే జలజ గుండెలు దడదడ లాడాయి. వెనక్కు తిరిగి చూసింది. యాక్షన్ షూస్ మీద జీన్స్ ప్యాంటూ లూజుగా వున్న రంగుల షర్టూ, కళ్ళకు గాగుల్స్, హిప్పీ కటింగ్‌తో "మఛిలీ నయనీ వాలీ" - అంటూ కూనిరాగం తీస్తూ తన వెంటబడుతున్న రోమియో ఆమె కళ్ళకు గొంగళి పురుగులా కనిపించాడు.

'తప్పదు. తాను కాలేజి చేరుకునేదాకా ఈ రోమియోగాడు తనను వెంటాడి తీరతాడు. తప్పించుకునే మార్గం లేదు' -

నిస్సహాయంగా పుస్తకాల్ని గుండెలకు హత్తుకుంది.

రోమియో మరింత రెచ్చి పోయాడు.

"నీ చేతి పుస్తకాల దొంతరలోని ఆఖరి నోటు బుక్కు చివరి అట్టను నేనై ... వెచ్చగా... నులి వెచ్చగా నీ హృదయాన్ని తాకే అదృష్టం నాకెప్పుడు..." అంటూ కవిత్వం మొదలెట్టాడు.

జలజ వళ్ళు జలదరించింది. కంపరమెత్తినట్లయింది. చెప్పు తీసుకు తన్నాలనిపించింది. కానీ -ఏమీ చేయ లేక పోయింది.

అవమానాన్ని భారంగా మోస్తూ తలదించుకుని వడివడిగా నడవ సాగింది.

"ఓ పాపా... లాలీ" ... కూని రాగం ఆలపిస్తూ వెంటాడుతున్నాడు రోమియో.

'వెధవను పోలీసుల కప్పగిస్తే?'

"ఉహూ! లాభం లేదు. ఈవ్ టీజింగ్ పేరుతో అరెస్టు చేసి. కోర్టులో ఫైన్ కట్టిస్తారు"

"మరేం చేస్తే బావుంటుంది చెప్మా" ఆలోచిస్తూనే గేటుదాటి కాలేజి కాంపౌండ్‌లోకి ప్రవేశించింది జలజ.

"టాటా! వీడుకోలు!! గుడ్‌బై! ఇంక శెలవు."

వెనక్కు తిరిగింది జలజ.

రోమియో పళ్ళికిలిస్తూ చేయి వూపుతున్నాడు.

"ఏమదృష్టం - ఏమదృష్టం యువార్ రియల్లీ లక్కీ" అన్న మాటలతో ఉలిక్కిపడి చూసింది జలజ.

ఎదురుగా కమల వన్నెల విసన కర్రలా ముస్తాబై నవ్వుతూ అంటోంది.

"రోజూ ఎస్కార్టుతో కాలేజి కొస్తున్నావన్న మాట"

జలజకు కళ్ళనీళ్ళ పర్యంతమయింది. అప్రయత్నంగానే ఆమె కనుకొలుకల అంచుల్లో నీళ్ళు చేరాయి.

"సారీ! జలజా! -మరోలా అనుకోకు. కొంత మంది అమ్మాయిలు రోమియోలు తమ వెంట బడాలని కోరుకుంటారు. నువ్వూ అలానే ఏమో అనుకున్నాను. అయామ్ రియల్లీ సారీ" అన్నది కమల.

"ప్చ్- వాడు... అదే ఆ రోమియో నన్ను వేధిస్తున్నాడు. ఇంట్లోంచి బయటకు అడుగేయడం ఆలస్యం - తిరిగి ఇల్లు చేరేదాకా ఈ వెధవ నన్ను నీడలా వెంటాడుతున్నాడు. వీణ్ణి ఎలా తప్పించుకోవాలో అర్థం గావడం లేదు" నిట్టూర్చింది జలజ.

కమల పకపక నవ్వింది.

"ఓస్ యింతే గదూ నీ ప్రాబ్లమ్ - దీన్ని ఈ రోజే సాల్వ్ చేస్తాను. నువ్ నిశ్చింతగా వుండు-" అభయమిచ్చేసింది కమల.

"ప్రామిస్" - నమ్మలేనట్లుగా చేయి జాపింది జలజ.

"ప్రామిస్! సరిగ్గా నాలుగింటికల్లా రెడీగా వుండు. ఇద్దరం కలిసే వెడదాం. ఈలోగా నేనో ఫోన్ చేస్తాను. ఇవాళ్టితో ఆ రోమియో గాడి పని సరి" అంటూ కమల ఆఫీస్ రూమ్ వైపు నడిచింది.



సాయంత్రం జరగ బోయే సంఘటనల్ని ఊహించుకుంటూ క్లాస్ రూమ్ వైపు అడుగు లేసింది జలజ.

సరిగ్గా సాయంత్రం.

నాలుగయే సరికి కాలేజి నుంచి బయల్దేరారు కమల, జలజలు. కొద్ది దూరంలోనే వాళ్ళ ననుసరిస్తూ ప్రత్యక్షమయ్యాడు శ్రీ మాన్ రోమియోజీ.

# ది జడ్జిమెంట్

– వి.పి.బి.నాయర్ IPS,
స్పెషల్ ఐ.జి.
ఆఫ్ పోలీస్

''హోయె హోయెహ్ ... హోయె హోయే... హే'' -రోమియో పాడుతున్న రఃల పాట ఠక్కున ఆగిపోయింది.

అయిదడగుల పదకొండు అంగుళాల భారీ శరీరం రోమియో షర్టు



కాలర్ని బలంగా గుంజింది. బు(ర మీసాలు, గళ్ళ బనీను, రంగుల లుంగీ, మెడలో పులిగోరు, నున్నటి గుండు, జబ్బలకు తాయెత్తులూ ధరించి అచ్చు సినిమా విలన్‌లా వున్న ఆ భారీ శరీరాన్ని చూసి బేర్‌మన్నాడు రోమియో.

''ఏంబే- పెయ్య సుస్తుగున్నదా- తిన్నది మస్తయినదా'' - హూంకరించాడు బు(ర మీసాల భారీ శరీరం.

''పె... పె... పె... . (పేమ.. లవ్.... మెహబ్బత్'' -సెనసిగాడు రోమియో ''థూ నీ యవ్వ- రఃః మటన్ కత్తి మస్తానంటే ఏటనుకున్నావ్‌రా భాడ్కోవ్- పోరీ లెంటబడి లొల్లిసేస్తా లవ్వంటావ్ రా లుచ్చా - నడురా నా యెంట బచ్చా''

''అయ్యో! చచ్చా -పొద్దుటే ని(ద లేచి ఎవర్ని చూశానో ఏమో''

గిలగిల్లాడా రోమియో.

ఫట్‌మనే శబ్దంతో మటన్ కత్తి మస్తాన్ రోమియో తల మీద ఒక్కటిచ్చుకున్నాడు.

మిగతా 72వ పేజీలో